ఎవరు అన్నంతలో? ఏనాది కోడెకాడు అన్నంతలో? ఏమని అన్నంతలో? "ఏడీగుడి? ఏరీసన్యాసులు?" అని అన్నంతలో. అయినప్పటికిన్నీ ఆ జ్వాల నింకా బయలుమీద కుసికొలుపుతూనే వున్నాడు వాడు. "ఒరేయి! ఇదేంపనిరా! నీ భార్య యెక్కడుందిరా?" అని ఎవరైనా పరామర్శిస్తే

"పాటిమీద ఏరుతీస్తే - పడవకేమి లోటయా!
పాతికలో ఎనిమిదోతె - పదిహేడే కాదయా!

ఎక్కడో వోదిక్కున కాపడుతుంది." అంటూ కృతి కపశ్రుతి నివారించేడు.

.... .... .... .... ....

## "ఇద్" పండగ

ఆతణ్ణి మేమంతా "పఠాన్" అనేవాళ్ళం పొడుగు ఆరు అడుగులు దాటివుంటాడు. పుష్టికి ఛాతీకొలిస్తే ఏనలభై అంగుళాలో వుండగలదు. ఒదులొదులు షరాయిమీద కమీజు కమీజుమీద చేతుల్లేని పొట్టికోటు, నెత్తిమీద తోకకుచ్చు మరాటీ కుచ్చు రెండూకూడా వున్న తలపాగా చేతిలో చిన్నకమిజీలాంటి బెత్తం బూట్సు అంతా అదో దేశంకాని దేశము మనిషిలాగనిపించేవాడు. ముఖంలో మగరూపం రంగులో బంగారుచాయ ం రెండూ తప్పిస్తేమా అతగాణ్ణీ తప్పిపోయామన్న మాటే.

భాష ఉర్దూ కాదు, హిందీ కాదు. దానినెదో భాషంటారు లాగుంది. మఱచిపోయాను పుష్టూభాషేమో? ఏమైతేం ఈ కథంతా తెలుగు భాషలోనే వ్రాస్తూవున్నాను కాబట్టి అతగాడి

భాషతో మనకు నిమిత్తంలేదు. ఈ కథ అతను చదవబోడు. అలాంటి క్రొత్తమనుష్యులు కతిపయులున్నారు మా కాంచన పురంలో.

ఆవేళ మునసబుగారు పోల్చమంటే ఎవరా అన్పించింది అని పోల్చలేక పోయారుగాని, ఈవేళ పోల్చగలను అన్నాడు ఒక హైందవుడు దూరంనుంచి ఆ క్రొత్త మనుష్యుల గుంపు చూస్తూ. ఏదీపోల్చు? అన్నాడు మరో హైందవుడు. నిజంగా దావా తనకు వ్యతిరేకమైనా, ఆ హిందూమతస్థు లిరువురు నిర్లిప్తులై ఊరికేనే నేత్రాలొదిలి, కంటూవున్నారు ఒక పెద్ద ఆరుబయట ఆవరణలోకి అరవై డెబ్భైమంది ఈ వింత మనుష్యులు ఒకనాడు గుమిగూడడం!

వీళ్ళలా గుమిగూడి వడ్డీరేటు, వచ్చుబడి కిట్టింపు, ఆవీ మాట్లాడుకునేరు కాబోలు అని ఒక హైందవుడంటే మరో హాయిందవుడు కాదు! వాళ్ళకూ ఏదోమతం ప్రార్థన, ఆదీ వున్నట్టుగావుంది. నేడు బహు జల్సాగా వున్నారు వీళ్ళందరూ! అని అన్నాడు.

ఈలా ఈ హాయిందవు లిద్దరూ అనుకొంటూనే వున్నారు వాళ్ళు, ఆ పరాయి దేశస్థులు ఒండొరులు, ఒక పర్యాయం ఎడం వైపు, ఒకపర్యాయం కుడివైపు. తిరుగ ఎడంవైపు బుజాలు రాచుకొని, కరచాలనాలు చేసుకొని, కోట్లు, తలపాగాలు తీసివేసి కొని, కుస్తీలో నిమగ్నులై అదో వ్యాయామ ప్రదర్శనం గావించారు. నవ్వుకొంటూ, హాస్యాలాడుకొంటూ.

ఆ వ్యాయామ ప్రదర్శనంలో రహమాన్ అన్నతను ఒకడందర్నీమించి బలంకాపరిచాడు అనగా తతిమ్మావాళ్ళ

నందరనూ చిత్తుపరిచాడు. వెంటనే కక్షిదారుహాయిందవుడు వాడే! వాడే! నాకు! నాకు! వాడు బదులిచ్చినవాడన్నాడు అంత లోనే వాళ్ళందరూ తిరుగ తమ తమ దుస్తులు ధరించి కాళ్ళుకడుక్కుని తమ తమ తలపాగాలను ఎదురుగా నేలను పెట్టివేసి తమ తమరీతిని నమాజు గావించారు.

ఆ వరుసంతా చూస్తూ దేవుని ముందు వీళ్ళందరూ సమానంగానే యున్నారు. అని తలపోశారు. తిరుగ ఆలోచించు హాయిందవులిద్దరూను, అయినా మరిప్పుడు పోల్చి మాత్రం ప్రయోజనమేమిటి? కోర్టులో తప్పిపోయాక. అని విఫలమనోరథులైనట్టు వెనక్కు తిరిగారు ఇద్దరు హాయిందవులూను.

రహిమాన్ నమాజు చేస్తున్నవాడల్లా గబుక్కునలేచి ఆ వెనక్కు మళ్ళిన ఇరువురి హాయిందవుల్లోను కక్షిదారు హిందువుణ్ని మెడపట్టుకుని, గిజాయించుకుంటూవున్న విడిచిపెట్టక, నా బాకీ! నా బాకీ! నా బాకిమాట ఏంచెప్పావు? అని అడిగాడు. రెండవ హిందువుడు పలాయనుడై పోయాడు. వాడికోసం చూసినా వాడి సాయం కోరినా లాభంలేదనిపించింది, ఈ కష్టంలో వున్న హిందువుడికి. తతిమ్మా ఏభైతొమ్మండుగురు పఠాన్లు గనభా ఏమిటా? అని నమాజుమాని నిర్ఘాంతపోయి గంటూ వున్నారు. నా బాకీ! నా బాకీ! నా బాకీమాట ఏంచెప్పావు? అని రహిమాన్ తిరుగ గర్జించాడు, ఉండు భాయీ! వదులు ముందు మాట పెగలడంలేదు. అని హిందువు గద్గరించాడు. రహిమాన్ గుర్రాన్ని కళ్లెం వదలినట్టు తన గుప్పిటపట్టు కొద్దిగా సళ్ళిచ్చాడు. దాంతో హిందువుడు తగురీతిని అభిముఖుడై, మీరంతా నేడేదో పండగ చేసుకొనుచున్నారని చూడవచ్చాను. బాకీ

అడుగుతారని అనుకోలేదు బాకీ రేపిస్తానులే! అన్నాడు. రహిమాన్ పండగ నేమాను అన్నాడు. తొల్తినేవడ్డీ మినహాయించుకొని. దావా డిక్రీ, జూటాగా అసలకు వడ్డీకికూడా పొంది ఇంకా నేమానా ఏముఖంపెట్టుకుని అడిగేవు? అన్నాడు హిందువుడు. రహిమాన్ ఆదిగో! మళ్ళీ కోర్టులో ఆడినమాట ఆడుతున్నావ జూటా గీటా అని! తిరుగ మెడ దొరగబట్టాడు. తతిమ్మా పఠానులందరూ పక్కన నవ్వసాగారు. హిందువుడు మరి ప్రయోజనం లేదనుకున్నాడు. ఇలా అన్నాడు మాంటంట ఒక గొఱ్ఱెపోతుంది. దాన్ని నీకు నేమానుగా ఇస్తాను అన్నాడు, నేడే ఇవ్వాలి! అన్నాడు. రహిమాన్ కాస్త హిందువుణ్ణి విడచిపుచ్చి, ఏం నేడు! అని ప్రశ్నించాడు హిందువుడు. చిరునవ్వు నవ్వుతూ. నేడు మా "ఇద్" పండగ! నీ గొఱ్ఱెపోతును మేమంతా తినాలి. అన్నాడు రహిమాన్. ముందు మా యింటిదగ్గరనుంచి దాన్ని తీసుకువెళ్ళినప్పుడు మాటకదా! అన్నాడు అతిధైర్యంగా హిందువుడు, రహిమాన్ నువ్వు ముందు ఇవ్వు! అదెందుకు రాదో? అని బాహవ్పళించినట్టు ముదలకించాడు.

హిందువుణ్ణి రహమాన్ వెంటాడించాడు. ఆ విడ్డూరమేమిటో చూదామని మిగతాపఠానులుకూడా కూడా, కూడా నడిచారు. హిందువుడిపేరు ఈలయ్య, వారియిల్లు ఆవలివీధే వుంది. అదివొకటే ఆ వీధిలోకి చిన్నయిల్లు. ఇల్లుచిన్నదైనా ఇంటిముందు గొఱ్ఱెపోతు మెచ్చు పెరిగి, కత్తిరింపున అక్కడక్కడ తిరిగి, చూడనందమై ఆ అవరణ కంతకూ అదే మోక్షమన్నట్టు కొమ్ములు మెలితిరిగి, బొమికన్నది లేనట్టిదిగా కనిపిస్తూ ఎలా వుండాలో అలావుంది.

రహమాన్ దాన్ని చూసీచూడ్డంతోనే కూడాకూడా వున్న పదిమంది పఠానుల్ని పలుకరించేడు. మన పదిమందికీ కాదు మరి పదిమంది వచ్చినా నేటివిందుకిది సరిపోయేని, ఈ ఒక్క గొఱ్ఱిపోతూను, మందంతా ఒకెత్తు, ఇదివొకెత్తు అన్నాడు. అని ఆలా కొమ్ముమీద చెయ్యి వేశాడు.

గొఱ్ఱిపోతు గొఱ్ఱిపోతు అంతఎత్తు మువ్వచప్పుడుతో ఎగ నెగసిపడి ముందుకు పొడిచింది, రహమాన్ వెనక్కు తూలి పడ్డాడు వెల్లకితల పడ్డాడు.

తతిమ్మా పఠానులందరూ గొఱ్ఱిపోతును ఆపబోయారు. ఆపవద్దు! అదైనా చావాలి. నేనైనా చావాలి. అని అంటూ రహమాన్ పోతుతో తిరుగ కలబడి పెద్ద పోరాటం సలిపాడు. ఎల్లరూ చూస్తూవుండగా గొఱ్ఱెపోతు రహమాన్ నాటి పోరులో ప్రాణాలు గోల్పోయారు.

చచ్చిపోయిన గొఱ్ఱెపోతుతో హయిందవులు నాడు విందు చేసుకున్నారు. చచ్చిపోయిన రహమానును నాడు పటానులు మోసుకు పోయినారు.

.... .... .... .... ....

# పెద్దద్దం

వంకీ లెడుదో? శంఖాలేస్తో? అంకమ్మా!
చీనీకడుదో? చీనా తిందో? అంకమ్మా?
బ్రాకెట్ కొట్టావు! పచ్చని గెల్పా?
ఎఱ్ఱని గెల్పా? అంకమ్మా?
అంకెకు సున్నాలెన్నిచేర్చావ్? అంకమ్మా!
జాకెట్‌లోని ప్యాకెట్టెవరికి? అంకమ్మా!
పకోడిలాండితె "పాప్" దేవతకా?
నాకా? సెప్పు! అంకమ్మా!"